# అబద్ధాలు చెప్పి అందరిలోనూ అతను హీరో అయ్యాడా?

# శ్రీనివాస్ కథ

## జీరో

"బాసూ! మీ హీరో వస్తున్నాడు..."

అప్పటివరకు 'మూడంకె' వేసి ముసుగుతన్ని పడుకున్న శ్రీధర్ ఒక్క దెబ్బకి లేచి కూర్చున్నాడు!

"ఏడీ? ఎక్కడా?" నిద్రమత్తుని వదిలేసి ఆత్రంగా అడిగాడు!

"నిజమే! ఎక్కడా?" వాడిని అనుకరిస్తూ అన్నాన్నేను.

"ఈడియెట్! అబద్ధం ఆడి... నా నిద్ర చెడగొడతావా?... వచ్చే జన్మలో పెళ్ళాం గయ్యాళితనంతో నిద్రపోలేని భర్తలా పుడతావు, వెధవా..." అని విసుక్కుంటూ మళ్ళీ పడుక్కోబోయాడు!

"బాబూ! నీ 'దీవెనలు' నాకేం కొత్తకాదు, కానీ... లేచి టైమ్ చూడు! తొమ్మిదైంది!... టిఫిన్ చేసి వచ్చిన తర్వాత... మళ్ళీ పడుకుందుగాని... నా తండ్రివి కదూ, లేరా... కుంభకుమారా..."

"సర్లే... కొద్దిగా ఆకలి కూడా వేస్తోంది! టిఫిన్ తిన్నాక పడుక్కుంటాలే!" నన్ను కనికరిస్తున్నట్లుగా అన్నాడు శ్రీధర్.

"థాంక్స్‌రా బాబూ!"

వాడు పెద్ద పోజుకొడుతూ మంచం దిగి, చెదిరిన లుంగీ సర్దుకుని, బాత్‌రూంలోకి వెళ్ళాడు!

"ఒరేయ్, శ్రీ!... హీరో అన్న వెంటనే లేచి కూర్చుంటావు! వాడిలోని అంత స్పెషాలిటీ ఏమిట్రా?" అడిగాను.

వాడు ఎటాచ్డ్ బాత్‌లోంచే చెప్పడం మొదలెట్టాడు.



"పిడి స్రామాట్టూ! నీకు పుస్తకాలు తప్ప వేరే ధ్యాసే లేదాయె! ఎప్పుడూ 'బుక్ వార్మ్'లా కూర్చుని, స్టూడెంట్ లైఫ్‌ని ఎంతలా వేస్ట్ చేస్తున్నావురా, మొద్దు స్వరూపా!... స్టూడెంట్ లైఫ్ ఎంజాయ్ చెయ్యలేని వాళ్ళందరూ, వచ్చే జన్మలో పశువుల్లా పుడతారు!..."

"ఒరేయ్, చంపేస్తాను.

నేనడిగిందేమిటి? నువ్వు చెపుతున్న 'వచ్చే జన్మల' సొల్లు పురాణాల్ని ఆపుతావా? లేదా?'' అరిచాన్నేను.

''సరే! ఏ చాప్టర్‌కైనా ముందు ఇంట్రడక్షన్ అవసరమని అదంతా చెప్పడం మొదలెట్టాను... ఇంక డైరక్ట్‌గా టాపిక్‌లోకి వచ్చేస్తే... వినోద్‌గాడికేరా! పిల్ల జమీందార్! బోలెడు ఆస్తి, అందం, న్నిజంగా హీరో!... మనం చెయ్యలేని దాన్ని

ఇతరులు చేసినపుడు అభినందించలేని వాళ్ళందరూ... 'టీ.వీ అనౌన్సర్లు'గా పుడతారు!... మనకా, ఎంజాయ్‌మెంట్ ఎలాగా, లేదు! ఇంకా 'అందాల్ని' 'సీ'డంలోనే వున్నాం! వాడో... హీరోలా 'అందాల్ని' వలల్తో పట్టేసి... 'టిఫెన్లు' అప్పుడప్పుడు 'మీల్సూ'... ఏమదృష్టంరా —అది!!! .... వాడిలోని గొప్పతనమేమిటంటే... స్నేహితుల దగ్గర ఏ విషయమూ దాచకుండా చెపుతాడు!... తన 'అనుభవాల'ని తమలోనే దాచుకునే స్వార్థపరులందరూ, 'సెన్సార్ బోర్డు మెంబర్లవుతారు....''

వాడు బాత్‌లోంచి ఏదేదో చెప్పుకుపోతున్నాడు. నేను 'ఓ.ఆర్.' తెరిచి చదువుకోసాగాను.

''ఒరేయ్ గ్రైండరూ! నా మాటలు వింటున్నావా? లేక... గ్రైండింగ్‌లో పడి తినేస్తున్నావా?'' వాడు అనుమానంగా అడిగాడు.

''వింటున్నాను. చెప్పు...'' నేను పుస్తకంల్లోంచే చెప్పాను!

''సర్లే!... నీతో చెప్పుకోవడంకన్నా, ఈ గోడలతో చెప్పుకోవడం బెస్ట్!... నా టేస్ట్‌లకి ఎంటైర్లీ డిఫరెంట్ టేస్ట్‌గల నిన్ను... రూమ్మేట్‌గా వేసుకోవడం... నేను ఏ జన్మలోనో చేసుకున్న పాపం లాగుంది!''

వాడి మాటలు ఆగకుండానే, మా రూమ్ ముందు 'హోండా' ఆగిన చప్పుడు వినిపించింది!

''ఎవ్రరా?... మా హీరోయేనా?'' వాడు లోపలినుంచి అరిచాడు.

నేను సమాధానం చెప్పబోయేలోగానే సుడిగాలిలా వినోద్ లోపలికి దూసుకొచ్చాడు!

''హలో, ఉమ్మ్యా!... హౌ ఆర్యూ?... పిడి బాగా సాగుతోందా? అయినా... మా శిష్యుడేడి?'' విలాసంగా కీచెయిన్ తిప్పుతూ అన్నాడు!

నేను సమాధానం చెప్పేలోగానే మా శ్రీధర్‌గాడు, ఒక తువ్వాలు చుట్టబెట్టకుని, బాత్‌రూంలోంచి బయటికి వచ్చాడు.

''హలో, గురూ!... మద్రాసు నుంచి ఎప్పుడొచ్చావు? ఏమిటి — విషయాలు?''

''ఏముంటాయి? —'మామూలు' విషయాలే... నువ్వు డ్రస్ చేసుకుని రా? ఈ టవల్‌తో అయితే, ఏమైనా 'ఘోరాలు' జరుగుతాయేమో?...'' పెద్దగా నవ్వేస్తూ అన్నాడు వినోద్!

''అల్లాగే హీరో...'' వాడూ నవ్వుతూ, పక్క గదిలో దూరాడు!

వినోద్ వచ్చిన వెంటనే పుస్తకం మూసేశాను!

వినోద్ రూమ్ కొచ్చాడంటే...

అరగంట వరకు కదలడు! అంటే, అరగంట వరకూ ఎవర్నీ మాట్లాడనివ్వడు! తనే గడగడా మాట్లాడేస్తాడు... వాటిల్లో అమ్మాయిల గురించిన కబుర్లే ఎక్కువుంటాయి!

"ఏమిటి, బాసూ!... అలాగున్నావు?" అడిగాడు.

"ఎలా ఉన్నాను?" అడిగాను.

"బి.ఎఫ్ చూస్తున్నప్పుడు పోలీస్ రెయిడింగ్ జరిగితే, ఎంత బాధ పడతారో... అంత బాధగా ఉన్నావు!"

"నీ 'పాలి'పడ్డాను కదా! అందుకు!" నవ్వుతూ చెప్పాను.

"అబ్బా! ఎంతో మందిని మార్చాను. కానీ... నిన్ను మార్చడం కుదరడంలేదు!... అమ్మాయిలంటే మొహంమాడ్చే ప్రవరాఖ్యులు..."

"వచ్చే జన్మలో 'పాయింట్ ఫైవ్'ల్లాగ పుడతారు!" డ్రస్ వేసుకుని మా గదిలోకొస్తూ అందుకున్నాడు శ్రీధర్.

"ఇదన్యాయం, రా! ఘోరం... మీరిద్దరూ నన్ను 'బాదడమే' ధ్యేయంగా పెట్టుకున్నారా?" జాలి నటిస్తూ అడిగాను.

శ్రీధర్ జాలి తలిచాడు!

"వాడి సంగతెందుకు గాని... మద్రాస్ విషయాలు చెప్పు! ఏంటీ – డ్రస్ కొత్తదిలా వుంది!"

"అవును! మద్రాస్‌లో కొన్నాను... ఆఫ్ట్రాల్, ఫైవ్ హండ్రెడ్! ఈ జర్కిన్స్ ఇంపోర్టెడ్ ఫ్రమ్... స్టేట్స్!... ఈ సంగతెందుకుగాని... ఈ జర్కిన్స్ అమ్మిన అమ్మాయుంది బాసూ! బ్యూటీఫుల్! 32–26–34... ఏం ఫిగర్ అనుకున్నావు! బుక్ 'న్యూ' అవునో, కాదో తెలియదు! కానీ... పిటపిటలాడిపోతోంది!"

వినోద్ నోటి వెంట వచ్చే మాటలెప్పుడూ అలాగే వుంటాయి!



"హీరో! లక్ అంటే నీది, రా! నీకు కనపడే వాళ్ళందరూ 'కొత్త పుస్తకాలే'! నాదేం బేడ్‌లక్కోగాని, నాకు దొరికేవన్నీ అట్టలూడిపోయి, అందవికారంగా అయిన బాపతే!... సర్లే! నా గోల ఎప్పుడూ ఉండేదే! ఏక్టర్స్‌ని ఎవరినైనా చూశావా?" శ్రీధర్‌గాడు ఆత్రంగా అడిగాడు!

"చూడటమా?... 'చేశాను' అను! అప్పుడు చెబుతాను..." వినోద్ నవ్వేస్తూ అన్నాడు!

"ఈజిట్? 'చెయ్యడమే'??"

"యస్! ఇటీజ్... చెయ్యడమే" నవ్వెక్కువ చేస్తూ అన్నాడు!

"ఎవరినిరా?... చెప్పు! క్విక్!" శ్రీధర్ అరిచినంత పనిచేశాడు.

"చెపుతాను... మొన్న ఆ మధ్య రిలీజ్ అయిన 'అందమైన పువ్వు'లో హీరోయిన్‌ని!"

నాకు, వినోద్ 'పువ్వు' అంటూ 'ఏదో'లా పలకడం వెగటు పుట్టించింది.

"చూశావా — మన 'ఋషిపుంగవుడు' మొహం మాడుస్తున్నాడు!" నన్ను చూస్తూ అన్నాడు వినోద్.

"వాడ్సంగతి సరే! చెప్పు బాసూ!" శ్రీధర్ ఆత్రం శ్రీధర్‌ది!

"ఏముందీ! ఆ సినిమా తర్వాత... మన 'పువ్వు'కి వేషాలేమీ లేవు! 'దుకాణం ఓపెన్' చేసుకుని కూర్చుంది!... ఒక్కరాత్రికి అయిదువేలు! వెళ్ళాను!"

"ఎలాగుంది?" మళ్ళీ శ్రీధర్‌గాడు అరిచాడు.

"ఆ సినిమాలో అంత అందంగా ఉందా? బట్... బయట ఏడిసినట్టుంది! వాడిపోయిన 'పువ్వు'లాగుంది! మేకప్ లేకపోతే, ఈ హీరోయిన్లందరికన్నా... పెంట అమ్ముకునే... పెంటమ్మ మెరుగు! అందుకే దూరపుకొండలు నునుపు అన్నారు!... మనిషి ఎంత బ్లాక్ అనుకున్నావు! కాకి దాని ముందు తెల్లగా ఉంటుంది!... ఆ సినిమాలో కెమెరామాన్ దీన్ని అంత తెల్లగా ఎలా తీశాడో, కానీ, రియల్లీ హేట్సాఫ్ టు హిమ్!... సినిమాల్లో 36–24–36లా కనిపించిందా? ఒరిజినల్‌గా 32–24–34... అవన్నీ 'పాడ్'లట!"

"విషయం చెప్పరా?" శ్రీధర్‌గాడు అడిగాడు!

"ఏముంది? బరి తెగించిన ముండ!... వెళ్ళిన వెంటనే డైరెక్ట్‌గా చేసేవరకు చంపేసి, పది నిముషాల్లో బయటికి తోలేసింది!! చాలా చోట్ల 'మీల్స్' చేశాను — కానీ ఇంత వరస్ట్‌గా ఎక్కడా లేదు... అయిదువేలూ 'బొక్క'!" వినోద్ పెదవి విరుస్తూ అన్నాడు!

"నిజమా?"

"నీతో ఎప్పుడైనా, అబద్ధం చెప్పానా?"

"లేదు! సరే... ఏమంటున్నారు — మీ 'బీట్'లు?" శ్రీధర్ చొంగలు కారుస్తూ అడిగాడు. నాకా సంభాషణ ఏ మాత్రం నచ్చకపోయినా, కూర్చోక తప్పటంలేదు. లేచిపోతే ఫ్రెండ్స్ సర్కిలంతా 'మోసేస్తారు!'

"ఏమంటారు?... ఆ రాణీకెపుడూ

డబ్బే! ఇంక శ్రీదేవికి కాస్మోటిక్స్ పిచ్చి? మద్రాస్ నుంచి తెమ్మని ఓ పెద్ద లిస్ట్ ఇచ్చింది! శారద వట్టి పిచ్చిది! ఇదింకా టిఫిన్ల స్టేజ్‌లోనే ఉంది? ఇంక ఇవాళో రేపో 'డిన్నర్' చేసేస్తాను. సుశీలని ఎప్పుడో ఫీకొట్టేశాను... అయినా... తిరుపతిలో జరిగినది నీకు చెప్పానా?"

"మా వూరెళ్ళావా? ఎప్పుడు? ఏమిటా విషయం?"

"మద్రాసు నుంచి తిరిగొస్తూ వెళ్ళాను... కొండమీద ఒక ముద్దమందారం తగిలింది! ముగ్ధబంగారం! స్నిగ్ధ సింగారం!... ఓహో... ఆహా..." వినోద్ తన్మయత్వంతో చెప్పసాగాడు.

"ఏమిట్రా? — కవిత్వం వచ్చేస్తోంది..."

"కవిత్వమా? రాదా? ఏమందం! ఏమాచందం! ఏమా లావణ్యం! ఏమా సౌకుమార్యం... ఒకతే దేవునికి సన్నిధికి వచ్చిందట! తిరుపతిలోనే వుంటోందిట! రెండు నిముషాల్లో... మన ట్రిక్‌లతో కొట్టేసి... మాటల్లో పడేశాను! వాళ్ళ ఫాదర్ గవర్నమెంటు ఎంప్లాయిట! మిడిల్ క్లాస్... లవ్‌లీ లేడీ!!... నా అందం, ఆస్తి చూసి... నా మాటలన్నీ నమ్మేసింది! గంటలో నూన్‌షోకి వెళ్ళాం..."

"అదే రా — నీకూ నాకూ గల తేడా? మన క్లాస్‌మేట్ 'విమ్మి'తో ఇప్పటివరకు మాట్లాడనే లేకపోయాను! నాలుగేళ్ళు అయిపోయి, బి.ఇ. సర్టిఫికెట్... పట్టుకుని వెళ్ళేలోగా... దానితో మాట్లాడగలనో? లేదో?... నీ లక్... ఓహ్! గంటలో సినిమాకి ఎలా తీసుకెళ్ళగలిగావు! చెప్పరా — బాబూ! వచ్చే జన్మలో నీ సేవకుడిగా పుట్టి, నీ ఋణం తీర్చుకుంటాను!" శ్రీధర్ సిన్సియర్‌గా చెపుతున్నాడు.

"ఏముంది? సింపుల్! ఈ రోజుల్లో... డేరింగ్‌నేచర్‌గల వాళ్ళనే లేడీస్ లైక్ చేస్తారు! మాటల్లో పెట్టి, వాళ్ళ అందాన్ని పొగిడితే ఐస్ అయిపోతారు!... మాటల మధ్యలో 'మీ ఓణీని చూస్తే ఈర్ష్య కలుగుతోంది' అన్నాను. మీ జడ ఎంత అదృష్టం చేసుకుందో, కదా' అన్నాను! అదామె గుండెల మీదుంది"

"పళ్ళూడగొట్టలేదా?" నేను హేళనగా అడిగాను.




## న్యూస్

పరీక్షరాసి ఇంటికొచ్చాడు మనవడు మహేశ్.

"ఎలా రాశావురా పరీక్ష" అడిగాడు తాతగారు.

"వయసు మళ్ళిన వాడివి. నువ్వు షాకింగ్ న్యూస్‌లు తట్టుకోలేవులే. అడక్కు" చెప్పాడు మహేశ్.

—శివలీల (కవాడిగూడ)

"అదే పొరపాటు! ఏవిషయాన్నైనా చెప్పవలసిన విధంగా చెప్పాలి! స్వీట్ వాయిస్‌తో, సిన్సియర్‌గా... చెప్పినట్టు చెప్పాలి!! అందులో ఆమె ముగ్ధ! నా మాటలకన్నిటికీ... సిగ్గుగా నవ్వేసింది! థియేటర్‌లో... కొద్దిగా 'టిఫిన్లు' చేశాను!... చేతిమీద చెయ్యేశాను! చిగురుటాకులా వణికింది! చేతివి నెమ్మదిగా నడుమ్మీదికి జరిపాను! సిగ్గుగా 'వద్దు' అని వారించబోయింది!... అలాంటపుడే అడ్వాన్స్ అవ్వాలి! ఐలవ్‌యూ అన్నాను. ఐలైక్‌యూ... అంటూ పైపై పనులన్నీ కానిచ్చేశాను... సినిమా అయ్యేటప్పటికి నాకు మరింత... దగ్గరయింది. ఆ తర్వాత హోటల్ రూంలో... టట్టడాం... ఢాం!" నవ్వుతూ చెప్పాడు వినోద్! శ్రీధర్‌గాడు ఆ మాటలకి తెగ నవ్వాడు! అందులో నవ్వడానికేం ముందో అర్థంకాకపోయినా, వెర్రినవ్వొకటి నవ్వక తప్పలేదు!

"కల్చరల్ ప్రోగ్రాం ఎలాగుంది హీరో!... వచ్చే జన్మలో పుడితే హీరోలాగ పుడతాను! లేకపోతే... మనిషిగానే పుట్టను!... చెప్పు గురూ"

"కల్చరల్ ప్రోగ్రాం ఎప్పుడూ కలర్‌ఫుల్‌గానే ఉంటుంది! అందులో పరపురుష స్పర్శ ఎరుగని 'పుస్తక'మేమో... భలేగుంది! పాపం, పిచ్చిపిల్ల! నాతో ఫోటో తీయించుకోవాలని తెగ ఉబలాటపడింది!... నేనేమైనా వెర్రి పీనుగునా? చేసిన పనికి 'ఎవిడెన్స్' సృష్టించుకోవడానికి?... మాయమాటలు చెప్పి ఆ అమ్మాయిని సింగిల్‌గానే ఫోటో తీయించాను?... నీకు చూపెట్టనా?"

"ఫోటోలు చూసి ఏం ఆనందపడను గురూ! గురూ...! నీ హీరోయిన్లలో ఒక్కదాన్ని, ఒక్కసారి... ప్లీజ్, హీరో! జస్ట్ 'టిఫిన్‌'కైనా ఎరేంజ్ చెయ్యి" శ్రీధర్ తెగ బతిమాలసాగాడు.

"ఓకె! గ్రాంటెడ్... ఈ 'బుక్'వి ఎరేంజ్ చేస్తాను! అందులో దాంది – మీ ఊరే!... ముందు – ఈ అందాన్ని చూడు!" స్లాన్ వాష్‌ఫాంట్ లోంచి ఫోటో తీసి అందిస్తూ అన్నాడు వినోద్!

శ్రీధర్ ఫోటోని ఆత్రంగా అందుకున్నాడు.

మరునిమిషమే వాడి మొహంలోని ఆనందం మాయమైంది! మనిషి కోపంగా మారాడు! మొహం ఎర్రబడింది.

"ఈ ఫోటో నీకెక్కడిది?" గర్జించినంత పనిచేశాడు.

"చెప్పాకదా!... ఆఫ్టర్ టట్టడాం... ఢాం... నేనే తీయించాను..." వాడి మాటలు మధ్యలో ఉండగానే... వినోద్ చెంప ఛెళ్ళుమంది.

"ఈడియట్! నిజం చెప్పు – ఎక్కడిది?" మరోసారి గర్జించాడు. వినోద్ నిర్ఘాంతపోయాడు.

"ఏం... జరి... గింది?" గొణిగాడు.

"...డూయూనో దిస్... దిస్ ఈజ్ మై మదర్స్ ఫోటో! పాతికేళ్ళ క్రితం... మా మదర్ తీయించుకున్న ఫోటో... ఎక్కడ్నుంచి తెచ్చావు! నిజం చెప్పు! వచ్చే జన్మలో పందిలా పుడతావు వెధవా! చెప్పు" శ్రీధర్ అరిచాడు.

వినోద్ తలదించుకున్నాడు!

"... తిరుపతిలో... మా ఫ్రెండ్ ఫోటో స్టూడియోలో తీసుకున్నాను! ....బట్... , ఇది... అంత ఓల్డ్ దనుకోలేదు"

"ఈడియట్! ఎన్ని అబద్ధాలు చెప్పావురా! ఫూల్!... వై? ఎందుకు చెప్పావు?... కమాన్, టెల్ మి..." ఆవేశంతో ఊగిపోతూ అన్నాడు శ్రీధర్!

"సారీ!... ఆ ఫోటో మీ అమ్మగారిదని తెలియక... ఏమిటో కోశాను! ప్లీజ్... ఎక్స్‌క్యూజ్ మి!" వినోద్ నెమ్మదిగా చెప్పాడు.

"సీ... క్షమించాను... కనకే బతికివున్నావు! కానీ... న్నిజం చెప్పు... ఎందుకు చెప్పావు —అబద్ధాలు".

"... మీరందరూ నన్నో జల్సారాయుడిగా, హీరోగా అనుకుంటున్నారు! నాకది... బాగా నచ్చింది! ఐ వాంట్ టు బిహేవ్ లైక్ ఎ... హీరో! మీ దృష్టిలో నాకున్న 'ఇమేజ్'ని నిలుపుకోవడానికి... చాలా కోశాను..."

"అన్నీ అబద్ధాలేనా?"

"ఆల్ మోస్ట్... అన్నీ! ప్లీజ్, క్షమించు... ప్లీజ్!" వినోద్ ప్రాధేయపడుతున్నాడు.

"గెటౌట్! వచ్చే జన్మలో గాడిదగా పుట్టమని అందామనుకుని... గాడిదలు సిగ్గుపడతాయని ఊరుకున్నాను!... గెటౌట్" శ్రీధర్ కోపంగా చెప్పాడు.

వినోద్ వెళ్ళిపోయాడు, వేగంగా!

మరుక్షణం...

మరో దవడ 'బద్దలైంది'!

ఈసారి మాత్రం... నా చెయ్యివల్ల!!

"జీరోలాంటివాడ్ని, హీరోగా ఇన్నాళ్ళు... భావించినందుకు!"

కందిన చెయ్యివంక ఒక్కసారి చూసుకుని, పుస్తకంలోకి తలదూరుస్తూ అన్నాను, నేను!

*



## పిండికి అమ్మాయి

కన్యాశుల్కం పేరిట మన దగ్గర ఒకప్పుడు డబ్బుకి అమ్మాయిల్ని అమ్మేసేవారు. ఇప్పుడు గల్ఫ్ దేశాలకు అమ్మాయిల్ని ఎగుమతి చేస్తున్నారు. ఆడపిల్లల్ని బానిసలుగా ఇలా డబ్బుకి అమ్ముతుంటే రష్యాలో ఒకానొకప్పుడు పిండికి అమ్మాయిల్ని అమ్మేవారట. రష్యాలో జరిగే అజర్ బైజాన్ సంతలో 35 పౌన్ల గోధుమ పిండికి ఒక ఆడపిల్లను అమ్మేవారట. అంతేకాదు 30, 40 రూపాయలకయినా ఓ ఆడపిల్ల దొరికేదట. కానీ అక్టోబర్ మహావిప్లవం తర్వాత సోవియట్ యూనియన్‌లో పరిస్థితులు మారిపోయాయి.